ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ:18.07.2025 సమయం:12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు బీహార్ , పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో పలు అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తారు.
2. పాకిస్తాన్ కి చెందిన The Resistance Front TRF ఉగ్రవాద సంస్థను భౌగోళిక ఉగ్రవాద సంస్థగా అమెరికా ప్రకటించడం పట్ల మన దేశం హర్షం ప్రకటించింది.
3. అణ్వస్త్ర సామర్థ్యం కల స్వల్ప శ్రేణి పృథ్వీ -2, అగ్ని-1 క్షిపణులను ఈరోజు పరీక్షార్థం విజయవంతంగా ప్రయోగించారు.
4. దేశంలో చికిత్సకే కాక నివారణకు కూడా ప్రభుత్వం ఒక సమగ్ర ఆరోగ్య విధానాన్ని అనుసరిస్తోందని కేంద్ర ఆరోగ్య మంత్రి జేపీ నడ్డా చెప్పారు.
5. ఈరోజు దేశంలో అనేక ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది.

**PM BIHAR, WB VISIT:**

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈరోజు బీహార్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో అనేక అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసి జాతికి అంకితం చేస్తారు. 12 వేల 200 కోట్ల రూపాయలు విలువ చేసే ప్రాజెక్టులకు ప్రధానమంత్రి ప్రారంభోత్సవాలు చేయనున్నారు. బీహార్ లోని మోతీహారిలో ప్రధానమంత్రి 7 వేల 200 కోట్ల రూపాయల ఖర్చుతో సాఫ్ట్వేర్ టెక్నాలజీ పార్క్, 4 కొత్త అమృత్ భారత్ రైళ్లు, కీలకమైన రోడ్డు మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు ప్రారంభోత్సవాలు చేస్తారు. పశ్చిమ బెంగాల్లోని దుర్గాపూర్ లో జరిగే కార్యక్రమంలో ఐదు వేల కోట్ల రూపాయలు విలువ చేస ప్రాజెక్టులకు ప్రధానమంత్రి శంకుస్థాపన చేస్తారు. చమురు,

ఖనిజ వాయువు, విద్యుత్ రైల్వే రోడ్ల ప్రాజెక్టులు వీటిలో ఉన్నాయి. బీహార్, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో ప్రధాన నగరాలకు అనుసంధానంగా ఇతర అమృత్ భారతి ఎక్స్ ప్రెస్ రైళ్లను కూడా ప్రధానమంత్రి ప్రారంభిస్తారు. ఉత్తర ప్రదేశ్, పశ్చిమ బెంగాల్ లో దర్భంగా నుంచి గోమ్తీనగర్ లక్నో , మాల్డా టౌన్ నుంచి గోమ్తీనగర్, బాపు ధామ్ మోతీహరి నుంచి ఆనంద్ విహార్ టెర్మినల్ వరకు ఈ రైళ్లు నడుస్తాయి. బీహార్ ప్రాజెక్టులలో రైల్వే, రోడ్లు సామాజిక ఆర్థిక పెరుగుదల ఐటీ, మత్స్యరంగంలో ప్రాజెక్టులు ఉండగా, రాజేంద్రనగర్ పాట్నా న్యూఢిల్లీ మధ్య రోజు నడిచే భారత్ ఎక్స్ ప్రె స్ రైలును ప్రధానమంత్రి ఈరోజు జెండా ఊపి ప్రారంభించనున్నారు. దర్భంగా పాట్నాలో కొత్తగా నిర్మించిన సాఫ్ట్వేర్ టెక్నాలజీ పార్కులను ప్రధానమంత్రి ప్రారంభిస్తారు. సమాచార, సాంకేతిక పరిజ్ఞానం, ఎలక్ట్రానిక్ డిజైన్ తయారీ, అంకుర పరిశ్రమలు మొదలైన రంగాలకు సంబంధించి సేవలు అందించేందుకు ఎగుమతులకు సంబంధించి ఈ పార్కులో కీలకపాత్ర పోషించనున్నాయి. మహిళా నేతృత్వంలోని అభివృద్ధి గురించి మరోసారి సందేశం ఇస్తూ ప్రధానమంత్రి దీన్ దయాళ్ అంత్యోదయ జాతీయ గ్రామీణ జీవనోపాధ్యాయ మిషన్ కింద 61 వేల స్వయం సహాయక గ్రంథాలకు 400 కోట్ల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేస్తారు. 12 వేల మంది లబ్ధిదారులకు గృహ ప్రవేశ కార్యక్రమాన్ని ప్రారంభించడంతో పాటు 40 వేల మంది లబ్ధిదారులకు ప్రత్యక్ష నగదు బదిలీ కింద 160 కోట్ల రూపాయలను ఆయన పంపిణీ చేస్తారు. గత 11 నెలలు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బీహార్ సందర్శించడం ఇది 53వ సారి.

NSD

**INDIA - PAK TRF:**

పాకిస్తాన్ కు చెందిన ద రెసిస్టెన్స్ ఫ్రంట్ ఉగ్రవాద సంస్థను విదేశీ ఉగ్రవాద సంస్థను ప్రత్యేకంగా గుర్తించిన భౌగోళిక ఉగ్రవాద సంస్థగా అమెరికా ప్రకటించడం పట్ల మన దేశం హర్షం వ్యక్తం చేసింది. పాకిస్తాన్ కు చెందిన ఉగ్రవాద సంస్థ లష్కరే తొయిబా ప్రాక్సీ అయిన TRF పెహల్కాం దాడితో సహా అనేక దారుణమైన ఉగ్రవాద దాడులు, కార్యకలాపాలకు పాల్పడింది. అమెరికా

విదేశాంగ శాఖ మంత్రి మార్కో రూబియో మన విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్ జయశంకర్ ఈ నిర్ణయం పట్ల ధన్యవాదాలు తెలియజేశారు. భారత్, అమెరికా ఉగ్రవాద వ్యతిరేక చర్యల్లో సహకరిస్తున్నాయనడానికి ఇది ఒక సంకేతమని, ఉగ్రవాదంపై పోరాటంలో అంతర్జాతీయంగా సహకారం అవసరమని, ఉగ్రవాద మౌలిక సదుపాయాలను నిర్వీర్యం చేయడం ముఖ్యమని భారతి చెప్తూనే ఉందని ఆయన అన్నారు. ఉగ్రవాదం పోరాటంలో TRF ను ఉగ్రవాద సంస్థగా అధికారికంగా గుర్తించడం ఒక కీలకమైన అడుగని జైశంకర్ అన్నారు. ఉగ్రవాదంపై జీరో టోలరెన్స్ విధానాన్ని భారత్ కొనసాగిస్తుందని ఆయన చెప్పారు.

S/B … JAI SHANKAR

**NSD**

**REV. DEFENCE- MISSILES**

అణ్వస్త్రాలను మోసుకుపోగల సామర్థ్యం గల స్వల్పకాలిక యుద్ధ క్షిపణులు పృథ్వి-2, అగ్ని-1 క్షిపణులను మన దేశం విజయవంతంగా ప్రయోగించింది. ఒడిశా తీరంలోని చాందిపూర్ సమీకృత పరీక్ష కేంద్రం నుంచి జరిగిన ఈ ప్రయోగం వ్యూహాత్మకంగా శత్రువులను అడ్డుకోగల సామర్థ్యాన్ని రుజువు చేసింది. స్ట్రాటజీక్ ఫోర్సెస్ కమాండ్ బృందం జరిపిన ఈ పరీక్షార్థం ప్రయోగం అన్ని సాంకేతిక ప్రాతిపదికలను విజయవంతంగా పూర్తి చేసిందని రక్షణ మంత్రిత్వ శాఖ తెలియజేసింది. 4 వేల 500 మీటర్ల కంటే ఎత్తైన చోట ప్రయోగించేందుకు వీలున్న ఆకాశ ప్రైమ్ మిస్సైల్ ను అంతకుముందు లడాఖ్ లో ప్రయోగించారు. ఇది ఇలా ఉండగా భారత నౌకాదళం తన తొలి దేశీయ డైవింగ్ సహాయక నౌక ఐ ఎన్ ఎస్ నిస్తార్ ను ఈరోజు విశాఖపట్నంలో జల ప్రవేశం చేయిస్తుంది. నిస్తార్ అనే సంస్కృత పదానికి విమోచన సహాయం మోక్షం అని అర్థం విశాఖపట్నంలో హిందుస్థాన్ షిప్యార్డ్ లిమిటెడ్ రూపొందించి దేశీయంగా నిర్మించిన ఈ నౌక రక్షణ తయారీలో ఆత్మ నిర్భరత రంగంలో ముందడుగుని భావిస్తున్నారు.

**NSD**

**NADDA – HEALTH:**

మన దేశంలో చికిత్స కాక ఆరోగ్య నివారణకు కూడా ప్రభుత్వం సంపూర్ణమైన ఒక దృక్పథాన్ని అవలంబిస్తోందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రి జగత్ ప్రకాష్ నడ్డా చెప్పారు. ఆరోగ్య భారత్ ను సాధించేందుకు సంపూర్ణ సమగ్ర ఆరోగ్య విధానాన్ని అనుసరిస్తున్నామని ఢిల్లీలో ఒక కార్యక్రమంలో మాట్లాడుతూ నడ్డా తెలియజేశారు. దేశంలో లక్షా 77 వేల ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలను నిర్మించాలని, ఆరోగ్య సేవలు అందుకునే వారు అడుగుపెట్టే మొదటి ఆరోగ్య సంస్థ ఇదేనని ఆయన చెప్పారు. ఈ ఆరోగ్య మందిరాలు నగరాల్లోనే కాక దేశంలో సుదూర ప్రాంతాలకు కూడా విస్తరిస్తున్నామని తెలియజేశారు. ఈ కేంద్రాల్లో టెలి కన్సల్టెన్సీ సౌకర్యం కూడా ఏర్పాటు చేసినట్లు ఆయన తెలియజేశారు.

S/B- J P NADDA

NSD

**TAMILNADU DAY:**

ఈరోజు తమిళనాడు దినోత్సవం అని జరుపుకుంటున్నారు. 1967లో అప్పటి ముఖ్యమంత్రి సిఎం అన్నారురై రాష్ట్ర శాసనసభలో మెడ్రాస్ స్టేట్ను తమిళనాడుగా తిరిగి నామకరణం చేయాలని తీర్మానాన్ని ప్రతిపాదించారు. 1956 నవంబర్ ఒకటో తేదీన తమిళనాడు మద్రాస్ రాష్ట్రంగా ఏర్పడింది. 1947లో స్వాతంత్రం వచ్చిన అనంతరం మద్రాస్ ప్రెసిడెంట్ మద్రాస్ రాష్ట్రంగా రూపాంతరం చెందింది. 1950 జనవరి 26వ తేదీన మద్రాస్ రాష్ట్రాన్ని కోస్తా ఆంధ్ర, రాయల సీమతో కలిపి ఏర్పాటు చేశారు. 1953లో కోస్తాంధ్ర రాయలసీమతో ఆంధ్ర ప్రదేశ్ లో చేర్చారు. దక్షిణ కెనరా, బళ్ళారి జిల్లాలను మైసూర్ రాష్ట్రంతో కలపగా మలబార్ జిల్లాను ట్రావెన్ కోర్ కొచ్చిన్ తో కలిపి 1956లో కేరళ రాష్ట్రం ఏర్పాటు చేశారు.

NSD

**WB-ELEPHANT DIED TRAIN COLLISION:**

పశ్చిమ బెంగాల్లోని ఝూర్ గ్రామ జిల్లాలో బన్స్ తల రైల్వే స్టేషన్ వద్ద వేగంగా వెళుతున్న రైలు ఏనుగులను ఢీకొట్టిన ప్రమాదంలో మూడు ఏనుగులు మరణించాయి. వాటిలో రెండు ఏనుగు పిల్లలు ఉన్నట్లు తెలుస్తోంది. అర్ధరాత్రి మూడు గంటల సమయానికి 10 ఏనుగులు పట్టాలు దాటుతుండగా ఈ ప్రమాదం జరిగిందని జిల్లా అటవీ అధికారి ఉమర్ ఇమామ్ తెలియజేశారు.

NSD

**AMARNATH YATRA:**

జమ్మూ కాశ్మీర్లోని శ్రీ అమర్నాథ్ యాత్ర వాతావరణం బాగాలేని కారణంగా తాత్కాలికంగా నిలిచిపోయి ఈరోజు ప్రారంభమైంది. ఇదిలా ఉండగా, దేశంలో అనేక ప్రాంతాల్లో ఈరోజు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. కోస్తా కర్ణాటక, కేరళ మహే, కరైకల్, తమిళనాడు, పుదుచ్చేరి, పశ్చిమ మధ్యప్రదేశ్, పశ్చిమ ఉత్తర్ ప్రదేశ్ లో ఈరోజు భారీ వర్షాలు కురుస్తాయి.

**NSD**

**PM – BIHAR, WB VISIT**

Prime Minister Narendra Modi is set to visit Bihar and West Bengal today to lay the foundation stone, inaugurate, and dedicate to the nation multiple development projects worth over 12,200 crore rupees. In Motihari, Bihar, the Prime Minister will inaugurate development works worth over 7,200 crore rupees. These include Software Technology Parks, four new Amrit Bharat trains, and key road infrastructure projects. Later in the day, at a programme in Durgapur, West Bengal, the Prime Minister will lay the foundation stone for projects valued over 5,000 crore rupees. These initiatives span crucial sectors such as oil and gas, power, railways, and roads.

Prime Minister Narendra Modi will today inaugurate, lay foundation stones, and launch several projects and programs that will accelerate development in various sectors in Bihar, including railways, roads, socio-economic growth, IT, and fisheries. The Prime Minister will launch the state of the art and affordable Amrit

Bharat Express train service, which will run daily between Rajendra Nagar, Patna and New Delhi. He will also flag off other Amrit Bharat Express trains connecting major cities of Bihar, Uttar Pradesh and West Bengal including Darbhanga to Gomti Nagar Lucknow, Malda Town to Gomti Nagar and Bapu Dham Motihari to Anand Vihar Terminal. The Prime Minister will inaugurate newly constructed Software Technology Parks in Darbhanga and Patna. These parks will play a significant role in promoting services and exports related to information technology, electronic design, manufacturing, start-up and other IT sectors. Reinforcing the commitment to women-led development, the Prime Minister will also provide financial assistance of over 400 crore rupees to more than 61,000 self-help groups under the Deendayal Antyodaya - National Rural Livelihood Mission. Under the Pradhan Mantri Awas Yojana (Gramin), Mr. Modi will facilitate Grih pravesh ceremonies for more than 12,000 beneficiaries and disburse over 160 crore rupees through Direct Benefit Transfer (DBT) to more than 40,000 beneficiaries. This visit will mark the Prime Minister’s Modi 53rd visit to Bihar in the last 11 years.

**INDIA - PAK TRF:**

India today hailed the United States' decision to designate The Resistance Front (TRF), as a Foreign Terrorist Organization and Specially Designated Global Terrorist. The TRF, a proxy of the Pakistan-based terrorist organization Lashkar-e-Tayyiba, has been involved in numerous terror-related activities, including the heinous attack on civilians in Pahalgam, Jammu and Kashmir. External Affairs Minister Dr. S Jaishankar appreciated the US State Department and Secretary Marco Rubio for the decision. He added that this affirms the India-US counter-terrorism cooperation. India has consistently emphasized the need for global cooperation in the fight against terrorism and the dismantling of terror infrastructure. The designation of TRF is a timely and important step reflecting the deep cooperation between India and the United States on counter-terrorism. India remains committed to a policy of zero tolerance towards terrorism. It will continue to work closely with its international partners to ensure that terrorist organizations and their proxies are held accountable.

## REV. DEFENCE- MISSILES

India has successfully test-fired nuclear-capable short range ballistic missiles Prithvi-II and Agni-I from an integrated test range in Chandipur, off the Odisha coast, demonstrating its strategic deterrence capability. The Defence ministry said the test-firing of the missiles, conducted by the elite Strategic Forces Command, validated all operational and technical parameters. Earlier, India had successfully

test-fired indigenously developed Akash Prime missile in Ladakh that has been customised to operate at an altitude above 4,500 metres.

**NADDA HEALTH**

Union Minister for Health and Family Welfare Jagat Prakash Nadda has said that the government is working with a holistic approach to provide preventive, promotive and curative healtcare for a healthier India. Addressing an event in New Delhi, Mr Nadda said that the government has built 1.77 lakh Ayushman Aarogya Mandirs which are the first contact of any person with a health institution. He informed that these are not only functioning in cities but also extended to remote areas of the country. He added that the all these Ayushman Arogya Mandirs are also equipped with teleconsultancy facilities. [S/B- J P NADDA -21 SECS]+

TAMILNADU DAY:

Tamilnadu Day is being celebrated today. It was on this day that a resolution was moved by the then Chief Minister C.N.Annadurai in the State Assembly to rename Madras State as Tamilnadu in 1967. Tamilnadu was formed on November 1, 1956 with the name Madras State. After Independence on 15 August 1947, the Madras Presidency became the Madras Province. Madras State was formed on 26th January 1950. It included Coastal Andhra, Rayalaseema which became part of Andhra in 1953, South Canara and Bellary districts were merged with Mysore State and Malabar District with the State of Travancore -Cochin to form Kerala in 1956

WB-ELEPHANT DIED TRAIN COLLISION:

Three Elephants including two calfs died after being hit by a speeding train near Banstala railway station in Jhargram district of West Bengal. The incident occurred at around 3am in the intervening night today while a group of around 10 elephants were crossing rail line. District Forest Officer Umar Imam informed the on duty range officer to send a message to the railway authority after noticing elephant movement near the track at around 11 pm yesterday night. It is reported that Jan Shatabdi express hit the elephants.

**AMARNATH YATRA**

In Jammu & Kashmir, Shri Amarnath Ji Yatra resumed today after it was temporarily halted due to bad weather conditions yesterday.

**IMD**

The India Meteorological Department (IMD) has forecast very heavy to extremely heavy rainfall over Rajasthan and South Interior Karnataka today. The Met department has also forecast heavy to very heavy rainfall over Coastal Karnataka, Kerala, Mahe, Tamil Nadu, Puducherry, Karaikal, West Madhya Pradesh and West Uttar Pradesh today. Similar conditions are expected over Northeast India including Andhra Pradesh, Telangana, East Madhya Pradesh, East Uttar Pradesh, Himachal Pradesh and Uttarakhand. In Delhi NCR, the IMD has forecast cloudy skies and moderate rainfall today.